సాక్షి సూర్యాపేట

ఆదివారం ; 30 ; జూలై ; 2023



పుట్టపాకకు ప్రపంచ కీర్తి

చేతన కళా నైపుణ్యంతో దుబీయన్, తేలియా రుమాల్ నేసిన పుట్టపాక కార్మికులను ప్రపంచమే కీర్తిస్తోంది. - 8లో



పంటలను కాపాడుకోండిలా..

వర్షాలకు దెబ్బతిన్న పంటలను సస్యరక్షణ చర్యలతో కాపాడుకోవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఆదర్శ్ తెలిపారు. - 8లో

గరిష్ఠం/కనిష్ఠం

31 / 26°

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడ చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

వేద ధర్మశాస్త్రాల ఆదర్శంగానే న్యాయవిధానం



ఆత్మకూర్‌లో పూజలు చేస్తున్న జడ్జి దంపతులు

ఆత్మకూరు (ఎస్)(సూర్యాపేట) : వేద ధర్మశాస్త్రాలే ఆదర్శంగా నేటి సమాజంలో చట్టాలు, న్యాయవిధానం అమల్లోకి వచ్చిందని సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శ్రీవాణి శరత్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో పద్మిని ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడి జీవనాన్ని సక్రమ మార్గంలో పయనించేందుకు ఆధ్యాత్మికత ఉపయోగపడుతుందన్నారు. గ్రామాల్లో ఆలయాలు ప్రజల ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. జడ్జి దంపతులకు ఎస్ఐ వెంకటరెడ్డి తన సిబ్బందితో కలిసి స్వాగతం పలకగా ఆలయ అర్చకులు రంగాచారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

విశేషంగా నృసింహుడి నిత్యకల్యాణం



మట్టపల్లి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని శనివారం అర్చకులు వేదమంత్రాలతో విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యాగ్నిహోత్రి, పంచామృతాభిషేకం జరిపించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర, కుంకుమార్చనలు గావించారు. ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో నూతన పట్టు వస్త్రాలంకరణతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్క పూజ, మాంగల్యధారణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, అర్చకులు పాల్గొన్నారు. కాగా.. మట్టపల్లి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు బి.హేమసుందర్‌రెడ్డి, శాలినీ దంపతులు రూ.49,100లు విలువగల వెండి ప్లేటును అందజేశారు.

బ్రిడ్జిని పునర్నిర్మించాలి



బ్రిడ్జిని పరిశీలిస్తున్న నాయకులు

నూతనకల్: మండల పరిధిలోని గుండ్లసింగారం పాలేరు వాగుపై ఉన్న బ్రిడ్జిని పునర్నిర్మించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శనివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి చాలా సంవత్సరాలు గడిచిందని, శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. బ్రిడ్జి వెంట ఉన్న అప్రోచ్ రోడ్డు వరద నీటిలో కొట్టుకుపోవడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. వారి వెంట ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, దేసోజు మధు, సామ నర్సిరెడ్డి, రమేష్, కూసు నాగరాజు, రజిత తదితరులున్నారు.

యాదాద్రీశుడికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి శనివారం లక్ష పుష్పార్చన వేడుకను ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ముఖమండపంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తీరొక్క పుష్పాలతో అర్చన చేశారు. తులసీ దళాలతో శ్రీస్వామి అమ్మవార్లను పూజించారు. ప్రధానాలయంలో శ్రీ సుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, గజవాహనసేవ, బ్రహ్మోత్సవం, వెండి జోడు సేవలు తదితర కైంకర్యాలు జరిపించారు.

రోగాలకు 'ఓపెన్'!

సూర్యాపేటలోని ఓపెన్ ప్లాట్లలో పేరుకుపోతున్న చెత్తాచెదారం

- కంపుకొడుతున్న కాలనీలు
- మురుగు నీరు నిలుస్తుండడంతో దోమలు, ఈగల స్వైర విహారం
- పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు



ఈ ఫొటోలో కనిపిస్తున్నది తాళ్లగడ్డలోని 28 వార్డులో ఉన్న ఖాళీ ప్లాట్. ఈ స్థలంలో చెత్తచెదారం వేయడంతో అపరిశుభ్రంగా మారింది. దీంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయని, పందులకు ఆవాసంగా మారిందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. వర్షం వచ్చిన సమయంలో మురుగు చేరి దుర్గంధం భరించలేకపోతున్నామని చెబుతున్నారు. అధికారులు స్పందించి ఖాళీ ప్లాట్‌లోని చెత్తాచెదారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సూర్యాపేట: జిల్లా కేంద్రంలో ఉన్న ఓపెన్ ప్లాట్లలోని చెత్తాచెదారం, మురుగు స్థానిక ప్రజల అనారోగ్యానికి కారణమవుతోంది. వాటిలోని పెరుగుతున్న చెట్లను సదరు యజమానులు నరికేయకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. దీనికితోడు ఇతరులు చెత్తాచెదారంతోపాటు రకరకాల వ్యర్థాలను తెచ్చి ఓపెన్ ప్లాట్లలోనే పడేయడం, వర్షాలకు మురుగు నీరు నిలవడంతో పందులకు ఆవాసంగా మారుతున్నాయి. ఈగలు, దోమల తీవ్రత పెరిగి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతున్నాయి. కంప చెట్లు కూడా పెరగడంతో పాములు, ఇతర విష కీటకాల బెడద పట్టుకుంది. గతేడాది పట్టణ ప్రగతిలో మున్సిపల్ పరిధిలోని ఓపెన్ ప్లాట్లన్నింటినీ శుభ్రం చేయించిన పేట మున్సిపల్ యంత్రాంగం ఈసారి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఫలితంగా వివిధ వార్డులు, శివారు కాలనీల్లో ఓపెన్ ప్లాట్లు చెత్తమయంగా మారాయి.

వేలాదిగా ఓపెన్ ప్లాట్లు

సూర్యాపేట మున్సిపల్ పరిధిలో 48 వార్డులు ఉన్నాయి. 2లక్షల జనాభా ఉంది. ప్రతి వార్డులో వందలాది ఖాళీ ప్లాట్లు ఉన్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగుతుండడం, పట్టణ పరిధి విస్తరిస్తుండడంతో భవిష్యత్తు అవసరాల కోసమని చాలా మంది ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. అందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఖాళీగా ఉంటున్నాయి. ఏళ్ల తరబడి నిర్వహణను పట్టించుకోకపోవడంతో చెట్లు పెరిగి, మురుగు



జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఇళ్ల మధ్యన ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్త

నీరు నిలిచి అపరిశుభ్రతకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. దీంతో పరిసరాలు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. ఇలాంటి ఓపెన్‌ప్లాట్లు పట్టణ పరిధిలో వేలాదిగా ఉన్నట్లు మున్సిపల్ అధికారులే చెబుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల వర్షపు నీరు ప్లాట్లలో చేరింది. దోమల ఉధృతి పెరగక ముందే మున్సిపల్ అధికారులు వీటిని శుభ్రం చేయాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం



"ఓపెన్ ప్లాట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత వాటి యజమానులదే. తమ ప్లాట్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లేకుంటే నోటీసులు జారీ చేస్తాం. నోటీసులు ఇచ్చినా వారంలోగా స్పందించకుంటే జరిమానాతో పాటుగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– రామానుజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్, సూర్యాపేట

కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ వెంకట్రావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట): సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ సమీపంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులు, మొదటి అంతస్తులోని మీటింగ్‌హాల్, గదులు, భవనంపై సోలార్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉన్నందున అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో మొదటిసారిగా సూర్యాపేట జిల్లాలో సోలార్ సిస్టమ్‌తో సమీకృత కలెక్టరేట్ సిద్ధమవుతోందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయన వెంట ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ నరసింహ నాయక్, ఈఈ యాకూబ్, పవన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

ప్లాస్టిక్ ఇటుకలు, టైల్స్ పరిశీలన

సూర్యాపేట రూరల్: ప్లాస్టిక్‌తో తయారు చేసే ఇటుకలు, టైల్స్‌పై ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ వెంకట్రావు మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని జమున నగర్ కంపోస్టు యార్డును తనిఖీ చేసి మాట్లాడారు. రా మెటీరియల్ తయారీ విధానం, ఇటుకలు, టైల్స్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అనంతరం వర్మీకంపోస్టు విధానం, కుక్కల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. పట్టణంలోని వీధుల్లో తిరుగుతున్న కుక్కలను సంరక్షణా కేంద్రానికి తరలించాలన్నారు. అనంతరం కేసారం, ఇందిరమ్మ ఫేస్ 3 లలో గల డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు.

పార్టీకి నష్టం కలిగిస్తే కఠిన చర్యలు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్



సూర్యాపేట: పార్టీకి నష్టం కలిగించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో వివిధ హోదాల్లో ఉంటున్న కొందరు నేతలు ఇటీవల పార్టీ జిల్లా, పట్టణ, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు వెళ్లే విధంగా సొంత ఎజెండాతో సమావేశాలు నిర్వహించడం సహించరానిదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ రాజ్యాంగాన్ని, నియమావళి, ప్రొటోకాల్‌ను తప్పకుండా అనుసరించాలని సూచించారు. దీనికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని పేర్కొన్నారు.

ఆర్టీసీకి 1.2శాతం నిధులు కేటాయించాలి

కోదాడఅర్బన్: రాష్ట్ర బడ్జెట్ దామాషా ప్రకారం ఆర్టీసీకి 1.2శాతం నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో శనివారం కోదాడ ఏఐటీయూసీ కార్యాలయంలో ఆర్టీసీ పరిరక్షణకు అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు పీఎఫ్ బకాయిలను చెల్లించాలన్నారు. కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, బీఎస్పీ నాయకులు వంగవీటి రామారావు, ఓరుగంటిప్రభాకర్, ముత్యాలు, పిల్లుట్ల శ్రీనివాస్, సీపీఐఎంఎల్ నాయకులు పోటు లక్ష్మయ్య, ఎంఆర్పీఎస్ నాయకుడు రాజుమాదిగ, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రవినాయక్, సైదానాయక్, యువజన నాయకులు పంది తిరపయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

● పీర్ల సందడి



మొహర్రంను పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని పెద్ద మసీదు రోడ్డులో పీర్ల ఊరేగింపు

మైనార్టీలకూ రూ.లక్ష సాయం

- ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- బీసీల తరహాలోనే ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలకు సబ్సిడీ రుణం
- కుటుంబంలో ఒక్కరికే అవకాశం
- జిల్లాలో 16 వేల కుటుంబాలకు లబ్ధి జరిగే అవకాశం



దురాజ్‌పల్లి (సూర్యాపేట): ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీసీల తరహాలోనే మైనారిటీలకు కూడా రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్ గత ఆదివారం జీఓ 78 జారీ చేశారు. మైనారిటీ సంక్షేమశాఖ నుంచి వంద శాతం సబ్సిడీతో ఈ ఆర్థిక సాయం అందించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో జిల్లాలో సుమారు 16 వేల మైనార్టీ కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.

ఆగస్టు 14 వరకు దరఖాస్తు..

జిల్లాలో సుమారు 7లక్షల కుటుంబాలు ఉండగా ఇందులో 16 వేల కుటుంబాలు ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ కుటుంబాలు ఉన్నట్లు అధికారి లెక్కలు చెబుతున్నాయి. అర్హులైన పేద మైనార్టీలకు ప్రభుత్వం రూ. లక్ష సాయాన్ని వందశాతం సబ్సిడీతో అందించనుంది. ఇప్పటికే ప్రభుత్వం మైనార్టీ బంధు పేరుతో ప్రకటన విడుదల కాగా ఇంకా అధికారికంగా ఉత్తర్వులు రాలేదని సమాచారం. కాగా www.tsobmms.gov. in ద్వారా ఆగస్టు 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది.

మంత్రి ఆమోదంతో ఎంపిక..

కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రూ.లక్ష సాయాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ/స్క్రీనింగ్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో పథకాన్ని అమలు చేస్తామని వివరించింది. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను దశల వారీగా 'టీఎస్ఓబీఎంఎంఎస్' వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపింది.

నిబంధనలు ఇవీ..

- వందశాతం సబ్సిడీతో రూ.లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం మైనారిటీలకు అందజేస్తుంది.
- ఇది వన్ టైమ్ గ్రాంట్, కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ సాయం అందుతుంది.
- దరఖాస్తు చేయాలనుకునే వారి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నర, పట్టణాల్లో రూ. 2 లక్షలకు మించి ఉండకూడదు.
- 2023 జూన్ 2వ తేదీ నాటికి 21 నుంచి 55 ఏళ్ల మధ్య వయసులో ఉన్నవారికి ఈ సాయం అందనుంది.

మూసీకి తగ్గిన వరద ఉధృతి

- నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతి తగ్గింది. దీంతో శనివారం నాలుగు గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. మూసీ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మూసీ ప్రాజెక్టు శుక్రవారం రాత్రి 22,100 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో శనివారం నాటికి 15,360 క్యూసెక్కులకు తగ్గిపోయింది. దీంతో శుక్రవారం రాత్రి తెరిచి ఉంచిన ఎనిమిది క్రస్టు గేట్లలో నాలుగు గేట్లను శనివారం పూర్తిగా మూసి వేశారు. మరో నాలుగు క్రస్టు గేట్లను నాలుగు అడుగుల మేర పైకెత్తి ఉంచి 9,895 క్యూసెక్కుల నీటిని దిగువ మూసీకి వదిలారు. కుడి, ఎడమ ప్రధాన కాల్వల ద్వారా ఆయకట్టు భూములకు 280 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. గేట్ల ద్వారా, కాల్వలకు మొత్తం 10,316 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. మూసీ ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 645(4.46 టీఎంసీలు) కాగా శనివారం సాయంత్రానికి 642 అడుగులు (3.69 టీఎంసీలు)గా ఉందని అధికారులు తెలిపారు.



మూసీ గేట్ల నుంచి దిగువకు పోతున్న నీరు

పంట దిగుబడి పెంపే లక్ష్యంగా..

- పొలాల్లోనే ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు
- క్లస్టర్ల వారీగా రైతుల గుర్తింపు
- మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించనున్న అధికారులు



ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

హుజూర్‌నగర్: వ్యవసాయదారులు పంటల సాగులో మేలైన పద్ధతులు పాటించకపోవడంతో వారికి ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదు. దీనిని గుర్తించిన ప్రభుత్వం రైతులకు లాభసాటి పంటలు, మేలైన సాగు పద్ధతుల వైపు మళ్లించాలని సంకల్పించింది. ఈమేరకు అధికారులు, శాస్త్రవేత్తలు గుర్తించిన నాలుగు పద్ధతులపై ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఒక్కో క్లస్టర్ పరిధిలో కనీసం యాభై మంది రైతులను ఎంపిక చేసి దాదాపు వంద ఎకరాల్లో ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గ్రామానికి ఒకటి, రెండు ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు చేసి వాటిలో నాలుగు రకాల వ్యవసాయ పద్ధతులపై రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు.

పచ్చిరొట్ట వినియోగం..

వరిసాగు చేసే రైతులు భూములను ఖాళీగా ఉంచకుండా రసాయన ఎరువుల వినియోగం తగ్గించేందుకు సీజన్‌కు ముందుగానే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను రాయితీపై అందించి సాగును ప్రోత్సహిస్తుంది. సాధారణ సాగుకు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం తర్వాత సాగులో తేడా తెలుసుకునేందుకు వీలుగా కొంత మంది రైతులను ఎంపిక చేసి వారితో వరి సాగు కంటే ముందుగానే పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఎరువుల వాడకం..

అవసరానికి మించి ఎరువుల వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎక్కువ మంది రైతులు ఎరువులను ఒకేసారి పూర్తి మోతాదులో వేస్తున్నారు. విడతల వారీగా ఎరువులు వేయడం వల్ల భూమికి, రైతులకు కలిగే లాభాల గురించి వ్యవసాయదారులకు తెలియజేసేందుకు ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

వెదజల్లే విధానం..

వరి సాగులో ప్రధానంగా రైతులు నారుమడి పద్ధతిలో సాగు చేస్తున్నారు. నారు తయారు చేసుకోవడం తెగుళ్లు, కలుపు, కూలీల కొరత లాంటి సమస్యలు ఇందులో ఉన్నాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు రైతులు వెదజల్లే పద్ధతిలో సాగు చేసేందుకు ప్రయోగాత్మకంగా చర్యలు చేపట్టారు.

భూమిలో భాస్వరం కరిగించాలని..

రైతులు ఏటా పంటలపై వాడే రసాయన ఎరువుల్లో మోతాదుకు మించి భాస్వరం కలిసి ఉంటుంది. ఇందులో 60 శాతం మొక్కలు తీసుకోగా మిగిలిన 40 శాతం కరగకుండా భూమిలోనే ఉండిపోతుంది. ఇలా పేరుకుపోయిన భాస్వరం పంటల దిగుబడులపై ప్రభావం చూపుతుంది. నేలల్లో ఉండే భాస్వరాన్ని కరిగించే గుళికలను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు రైతులకు వివరించనున్నారు.

84 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలో..

పంటల సాగులో ప్రధానంగా భూసారం, ఎరువుల వినియోగం, విత్తనశుద్ధి తదితర వాటికి ప్రాధాన్యం ఇస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో మొత్తం 82 క్లస్టర్లు ఉన్నాయి. ఒక్కో క్లస్టర్ పరిధిలో ప్రతి పద్ధతికి కొన్ని ఎకరాలు ఎంపిక చేసి ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించనున్నారు. జిల్లాలో 84 వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. వాటి పరిధిలో ప్రభుత్వం సూచించిన 4 విధానాలపై (వెదజల్లే పద్ధతి, భాస్వరం వినియోగం, పచ్చిరొట్ట, ఎరువుల వినియోగం) అవగాహన కోసం రైతులను ఎంపిక చేస్తారు. ఒక్కో విధానానికి ఎంపిక చేసిన ఆయా రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోనే వారికి అవగాహన కల్పించనున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వెదజల్లే పద్ధతి అంశంపై 2,070 మంది రైతులకు 4,104 ఎకరాల్లో అవగాహన కల్పిస్తారు. భాస్వరం వినియోగం అంశంపై 4,177 మంది రైతులకు 8,218 ఎకరాల్లో అవగాహన కల్పిస్తారు. పచ్చిరొట్ట ఎరువుల అంశంపై 2,694 మంది రైతులకు 12,224 ఎకరాల్లో అవగాహన కల్పిస్తారు. విడతల వారీగా ఎరువుల వినియోగం అంశంపై 4,270 మంది రైతులకు, 9,100 ఎకరాల్లో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహన కల్పించేందుకే..



పంటల సాగులో ఖర్చులు తగ్గించుకుని ఎక్కువ దిగుబడులు సాధించేందుకు వీలుగా శాస్త్రవేత్తల సూచనల మేరకు ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రయోగ క్షేత్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా క్లస్టర్ల వారీగా రైతులను ఎంపిక చేసి వారికి చెందిన దాదాపు ఎకరంన్నర పొలంలో ప్రభుత్వం సూచించిన పద్ధతి, మరో అర ఎకరంలో రైతు పద్ధతిలో ప్రయోగ క్షేత్రం ఉంటుంది. క్షేత్ర స్థాయిలో తేడాను సంబంధిత రైతు తెలుసుకోవడంతోపాటు ఇతర రైతులకు కూడా దీనిపై అవగాహన కలుగుతుంది.

– రామారావు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి, సూర్యాపేట

భువనగిరిలో మాతం ప్రదర్శన



భువనగిరిలో మాతం ప్రదర్శనలో రక్తం చిందిస్తున్న షియా ముస్లింలు

భువనగిరి : షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలో మొహర్రం 10వ రోజు ఆషురాను పురస్కరించుకుని మాతం ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని జంఖాన గూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహల్లాలోని బీబీకా ఆలం వరకు మాతం ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యువత కత్తులతో ఎదను బాదుకుంటూ మహ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హుస్సేన్ బలిదానం స్మరిస్తూ రక్తం చిందించారు. కార్యక్రమంలో షియా ముస్లిం సంఘం భువనగిరి అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కల్బె హుస్సేన్, లయిక్ అలీ, మహ్మద్ హుస్సేన్, అన్వర్ అలీ, రసీద్, అస్గర్, సయ్యద్ అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

B.Tech, MBA, ITI, Polytechnic Diploma, @ Low cost.
9642096424

SANA COLLEGE OF PHARMACY
(Approved by AICTE, PCI - New Delhi & Affiliated to JNTUH, Hyd.)
Kodad - 508206, Suryapet Dist. email : sanaftkdd@gmail.com

Category "B" Amissions Notification A.Y-2023-2024
Applications are invited for 1 Year B.Pharmacy & Pharmad "B" Category 30% Seats for the A.Y 2023-24

COURSE	INTAKE	B CATEGORY
B Pharmacy	100	30
Pharma D	30	9

EAMCET Code SANP

The Students can apply by taking applications forms either from college websites or college office and submit with all supporting documents on or before 25/08/2023.
Tution Fee B.Pharmacy-78000/-, PharmD-68000/-
The admission will be as per the orders of the Govt. of Telangana and the guidelines by the TSCHE. - Principal
9989933786, 9059280222, 8919584530, 9000028281

SANA Engineering College
(Approved by AICTE New Delihi & Affiliated to JNTUH, Hyd.)
KODAD - 508206, Suryapet Dist. email : sanam8kdd@gmail.com

ADMISSION NOTIFICATION
B.Tech Category 'B' Admission (2023-2024) Notification.
Application are Invited for 1st Year B.Tech, "B" Category seats for the A.Y. 2023-24. As per the details given below.
a) "B" category seats available branch wise (30%)

S.No.	Course	Code	Total Intake	Management Quota (Category B/NRI /NRIsponsored
1	CIVIL ENGINEERING	CIV	60	18
2	CSE	CSE	60	18
3	CSE (CYBER SECURITY)	CSC	60	18
4	CSE (DATA SCIENCE)	CSD	60	18
5	CSE (A.I & M.L)	CSM	60	18
6	ECE	ECE	60	18
7	EEE	EEE	60	18
8	MECH	MECH	30	09

b) Application Format: Applications can be had from the office of the college in person on all working days between 10.00 AM to 05.00 PM or the same can be downloaded from the website (www.sanaeng.in)
c) Registration fee to be paid: NIL
d) Tuition fee to be paid: Rs. 67000/- per annum as fixed by TAFRC.
e) Last date for submission: 25th August, 2023.
f) Mode of submission (online / In-person) and details of college web portal: www.sanaeng.in. Filled in applications should be submitted on or before 25-08-2023, along with original certificates and a set of Xerox copies
g) Venue for collection blank application if submitted in person: At the above address of the college.
The admissions will be made as per the norms and guidelines issued by the Telangana State Council of Higher Education (TSCHE), Hyderabad. For further details Please contact Phone No: 9989933786, 8106388234
Last Date for Closing of Admissions : 31.08.2023 EAMCET Code SANA
Hostel and Bus Facility Available for Girls & Boys.
Cont. No. 9989933786, 8106388234 - Principal

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

FOR SALE
■ నల్లగొండ పట్టణంలో 6,000 నుంచి 20,000 ల వరకు ప్లాట్లు, 12 లక్షల నుంచి 60 లక్షల వరకు ఇండ్లు, వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. సంప్ర॥ 9160420536 [Y-772541]

HOUSE FOR SALE
■ కోదాడ నయానగర్‌లో 221 చ॥గజాలలో నూతనంగా నిర్మించబడిన డబుల్ బెడ్‌రూం ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 9966664245, 9542289507 [Y-784376]

VILLAS FOR SALE
■ Best Gated Community In Nalgonda District, Superb Villas Reasonable Priced Must See, Fully Ready. Contact :9440467666 [H-788553]

■ Ready to Occupy Duplex Luxury Villas in the Best Gated Community at Miryalaguda, Next to New Dmart, Club House, Swimmingpool, Fully Operational Must See Call: 7013578378 [H-788552]

Services

CHANGE OF DATE OF BIRTH
■ I, Jagannadham kuna, Army Personnel serving at 31(T) Bn NCC, (Parent Unit 2 Madras) H.No.6-5-158/1, Ravindra Nagar, Near Shivaji Nagar Centre, Nalgonda-508001 stating that my wife date of birth was wrongly entered as 15 May 1991 instead of 24 Aug 1995 in all Army Service documents. Correct date of birth is 24 Aug 1995. [YA-1618]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

■ Software_Company_Franchise Less Investment & High Profit. www.wilcosolutions.com Ph: 9502650550. [WB-18788]

Wanted

■ శ్రీ విఘ్నేశ్వర హోండా నల్లగొండ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, స్పేర్ పార్ట్స్ ఎగ్జిక్యూటివ్ (F), కంప్యూటర్ ఆపరేటర్, సర్వీస్ సూపర్‌వైజర్స్ & నార్కట్‌పల్లి యందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9290053788, 9290143623 [Y-798242]

■ Brand Events Organisation నల్లగొండలో పనిచేయుటకు పర్మినెంట్ లేడీ ప్రమోటర్స్ కావలెను. (5 to 6 Hours) జీతం : 6.5 k To 7K సెల్ : 7815904638 / 39 [Y-1146149]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11711]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788737]

■ నల్గొండ పట్టణంలో ప్రముఖ ఆయుర్వేదిక్ షాపులో పనిచేయుటకు మహిళా ఉద్యోగి కావలెను, విద్యార్హతతో పనిలేదు వివేకంతో మాట్లాడే వారికి ప్రాధాన్యత. ఫోన్ : 9121467219 [H-788511]

■ Urgent Requirement of experienced Marketing and Sales reps to promote educational products to schools for Telangana and AP. Good Pay offered. Contact:9177979911,9502842233, hr@scolaire.in [HA-1745]

సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. :220/- (Black & White)
అదనపు లైనుకు రూ.: 50/-
నల్లగొండ : 9912220737, 9010080143, 9010002038
మిర్యాలగూడ : 9666021744
నకిరేకల్ : 9010178203
సూర్యాపేట : 9912220740 9010038110
కోదాడ : 9010046033
భువనగిరి : 9010073592

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్టీసీలో ప్రగతి రథచక్ర పురస్కారాలు

- ఆర్టీసీ నల్లగొండ రీజియన్ మేనేజర్ శ్రీదేవి



మిర్యాలగూడలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను సన్మానిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

మిర్యాలగూడ టౌన్: ఆర్టీసీకి అధిక ఆదాయం సమకూర్చుతూ నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి ప్రతినెలా ఒక్కో బస్ డిపో నుంచి 24 మందికి ప్రగతి రథచక్ర పురస్కారాలు అందించనున్నట్టు ఆర్టీసీ నల్లగొండ రీజియన్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ బస్ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం జూన్ నెలకు సంబంధించి ప్రగతి రథచక్ర పురస్కారాలు పొందిన కండక్టర్లు నాగలక్ష్మి, ఆర్.అచ్చాలి, రామలింగేశ్వరి, స్రవంతి, బీవై.కోటయ్య, రోశయ్య, చంద్రయ్య, పీఎం రావు, డ్రైవర్లు ఎంజే.రెడ్డి, ఆర్‌పీసీ.రెడ్డి, సైదయ్య, జనార్దన్, మోహిజుద్దీన్, మెకానిక్‌లు రవి, శ్రామిక్ తిరుపతయ్య, చాంప్లాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎం శ్రీదేవి మాట్లాడుతూ ఆర్టీసీ డిపోల్లో పనిచేసే డ్రైవర్స్, కండక్టర్లు, మెకానికల్‌లు, హెల్పర్లు, ఆర్టిజన్లకు ప్రతినెలా ఈ పురస్కారాలు అందుతాయన్నారు. డిపోకు మంచి ఆదాయం తీసుకొచ్చేందుకు కృషిచేస్తూ, ప్రయాణికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విధులు నిర్వహించే వారికి మాత్రమే ఈ పురస్కారాలు అందిస్తామన్నారు. ప్రతి డిపో నుంచి 24మందికి ప్రతినెలతోపాటు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రీజియన్ స్థాయిలో, ఏడాదికోసారి రాష్ట్ర స్థాయిలో ఈ ప్రగతి రథచక్ర పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. డిపోలకు మంచి ఆదాయాన్ని తీసుకొచ్చి నల్లగొండ రీజియన్‌ను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు, మెకానికల్‌లు, కార్మికులంతా సమన్వయంతో కృషి చేయాలన్నారు. పట్టుదలతో పనిచేస్తే ప్రతి ఒక్కరికీ ఈ పురస్కారాలు అందుతాయన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన టీ-9, టీ-30 టికెట్లపై కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఆర్టీసీని గుర్తించలేదు

- ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాజిరెడ్డి

యాదగిరిగుట్ట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని గుర్తించలేదని ఆ సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు – ఆర్టీసీ, కార్మికుల పరిస్థితి అనే అంశంపై సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీకే రాష్ట్ర ప్రభుత్వం రూ.3,400 కోట్ల అప్పుగా ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీని రక్షించుకోవాలంటే అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు గోదా శ్రీరాములు, ఎండీ జహంగీర్‌లు మాట్లాడుతూ యాదగిరిగుట్ట బస్సు డిపో, బస్టాండ్‌ను తరలించే ఆలోచనను విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో ఆయా పార్టీల, సంఘాల నాయకులు రాచకొండ జనార్దన్, గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్, కొండమడుగు నరసింహ, బబ్బూరి పోశెట్టి, ఈశ్వర్ రెడ్డి, బంధారపు భిక్షపతి, ఆకుల గణేష్, జగదీష్, కురిమిద్ద మల్లయ్య, పేరబోయిన మహేందర్, పేరబోయిన పెంటయ్య, గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పుష్ప, మూనుకుంట్ల నర్సమ్మ పాల్గొన్నారు.

పుట్టపాకకు ప్రపంచ కీర్తి

- చేనేత కళా నైపుణ్యంలో సిద్ధహస్తులు ఈ ఊరి నేతన్నలు
- చేనేతలో తొలి పద్మశ్రీ అవార్డు పుట్టపాక సొంతం
- ఫ్రాన్స్ ప్రథమ మహిళకు ప్రధాని మోదీ బహూకరించిన దుబీయన్ చీర ఇక్కడిదే..
- ఖండాంతరాలకు పుట్టపాక చేనేతల ఖ్యాతి

సండే స్పెషల్



ఫ్రాన్స్ అధ్యక్షుడి భార్యకు బహుమానం అందజేస్తున్న ప్రధాని మోదీ (ఫైల్)



ఫ్రాన్స్ అధ్యక్షుడి భార్యకు భారత ప్రధాని నరేంద్రమోదీ అందజేసిన దుబీయన్ చీర (ఫైల్)

అదో చిన్న గ్రామం.. 4,550 మంది జనాభా.. వారిలో సుమారు మూడు వేల మందికి చేనేతే ఆధారం. 657 మగ్గాలతో ప్రతి ధారం పోగును కలిపి వస్త్రం నేస్తూ వినూత్న ఆలోచనలకు రూపమిస్తున్నారు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక చేనేత కార్మికులు. తమ చేనేత కళా నైపుణ్యంతో ఆ ఊరి కీర్తిని ఇప్పుడు ప్రపంచానికి చాటారు. దుబీయన్, తేలియా రుమాల్ వస్త్రం నేయడం వీరి ప్రత్యేకత. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడి భార్య బ్రిగిట్టే మెక్రాన్‌కు దుబీయన్ చీరను బహూకరించడంతో పుట్టపాక ఖ్యాతి ఖండాంతరాలకు చేరింది.

– నల్లగొండ డెస్క్

గుర్తింపుతో నూతన ఉత్సాహం..



పుట్టపాక చేనేత కళాకారులు నిరంతరం తమ ప్రతిభను చాటుతున్నారు. తేలియా రుమాల్ అనే వస్త్రంతో నూతన డిజైన్లు ఆవిష్కరిస్తున్నారు. ఇక్కడి వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ప్రముఖులకు ఇక్కడి వస్త్రాలను బహూకరిస్తుంటారు. గుర్తింపు లభించినప్పుడు నూతన ఉత్సాహంతో మరింత ఎక్కువగా పనిచేస్తున్నారు. కార్మికులకు నా వంతు సహకారం అందిస్తున్నా.

– గజం గోవర్ధన్, పద్మశ్రీ అవార్డు తొలి గ్రహీత



దుబీయన్ చీర

ప్రభుత్వం ప్రోత్సహించాలి



చేనేత కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. మేము సృజనాత్మకంగా అనేక డిజైన్లతో వస్త్రాలు తయారు చేస్తుండడంతో అవార్డులు, గుర్తింపు వస్తున్నాయి. వస్త్రాలు అమ్మడానికి పట్టణాల్లో స్టాల్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలి. ఎగ్జిబిషన్లు నిర్వహించినప్పుడు ఆర్థికంగా ప్రోత్సాహం లభిస్తుంది.

– గూడ శ్రీను, చేనేత కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత

చేనేత వస్త్రాల తయారీ ప్రయోగశాల పుట్టపాక. ఇక్కడి చేనేత కార్మికులు కళా నైపుణ్యానికి పదును పెడుతూ, సృజనాత్మకతను వెలికి తీస్తూ, పోటీతత్వంతో అనేక కొత్త డిజైన్లను రూపొందిస్తుంటారు. నూతన ఒరవడి సృష్టించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. తేలియా రుమాల్, దుబీయన్ వస్త్రం తయారీ, నిలువు ధారంపై డిజైన్‌లు చేసి రంగులు అద్దడం ఇక్కడి కళాకారుల ప్రతిభకు నిదర్శనం. ప్రజల అభిరుచికి తగినట్లుగా వస్త్రాలు రూపొందించడంలో వీరు దిట్ట. చేనేత కళా రంగానికి తొలి పద్మశ్రీ అవార్డు వచ్చింది పుట్టపాక గ్రామ చేనేత కళాకారులకే. వీరి కళా నైపుణ్యానికి రెండు పద్మశ్రీ అవార్డులు వరించాయి. మరెన్నో జాతీయ అవార్డులు ఈ గ్రామ చేనేత కార్మికుల సొంతం. డబుల్ ఇక్కత్ తేలియా రుమాల్ వస్త్రంతో పుట్టపాకకు ప్రపంచ గుర్తింపు వచ్చింది.

ప్రాచీన కళ తేలియా రుమాలు వస్త్రం..

పుట్టపాకకు చెందిన గజం నర్సింహ ప్రాచీన తేలియా రుమాలు వస్త్రాన్ని వెలుగులోకి తెచ్చారు. దీని తయారీ కోసం నూలును 21 రోజుల పాటు ప్రాసెస్ చేస్తారు. ఆ తర్వాత వస్త్రం అవసరాన్ని బట్టి వార్పుపై అవసరమైనంత పొడవులో దారాలను తీస్తారు. మగ్గంపై కావాల్సిన తీరులో డిజైన్లతో కూడిన వస్త్రాన్ని రూపొందిస్తారు. ఇలా తేలియా రుమాలు వస్త్రంతో తలపాగాలు, చీరలు, దుప్పట్లాలతో పాటు ఇతర దుస్తులను తయారు చేస్తున్నారు. ఇవి ఎండాకాలం చల్లగా, చలికాలం వెచ్చగా ఉండడమే కాక సుగంధ వాసనలు వెదజల్లుతాయి. ఇలా తయారు చేసే చీరలు డిజైన్లను బట్టి రూ.30 వేల నుంచి రూ.2 లక్షల ధర పలుకుతున్నాయి. ఒక చీర నేయడానికి మూడు నెలల సమయం పడుతుంది. ఇక్కడి తేలియా రుమాల్ వస్త్రాలు ముంబయి, సోలాపూర్, కోల్‌కతా, చెన్నై, గుజరాత్, బెంగళూరులతో పాటు సింగపూర్, అమెరికా, జర్మనీ, జపాన్, నెదర్లాండ్, అరబ్ దేశాలకు ఎగుమతి అవుతుంటాయి.

పుట్టపాక ప్రత్యేకం.. దుబీయన్ వస్త్రం

దుబీయన్ వస్త్రం డిజైన్ దేశంలో ఎక్కడా కనిపించదు. కేవలం పుట్టపాకలోని చేనేత కళాకారులు మాత్రమే దుబీయన్ వస్త్రం నేస్తారు. ఈ వస్త్రం తయారీలో నిలువు ఇక్కత్ (వార్పుపై పొడుగు దారం) విధానం పాటిస్తారు. అదే విధంగా డిజైన్ కూడా నిలువు ఇక్కత్‌లోనే రూపొందిస్తారు. ఈ వస్త్రం తయారీకి వాడే దారాలు కూడా పలుచగా ఉంటాయి. దుబీయన్ వస్త్రంతో చీరలు, ఫ్యాబ్రిక్ దుస్తులు తయారు చేస్తారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రథమ మహిళ బ్రిగిట్టే మెక్రాన్‌కు పుట్టపాకలో చేనేత కళాకారులు తయారు చేసిన దుబీయన్ సిల్క్ చీరను చందనం పెట్టెలో పెట్టి బహూకరించారు.



2013 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న గజం అంజయ్య



రాట్నంపై దారం చుడుతున్న చేనేత కార్మికురాలు

కట్టుకున్నోడే కాలయముడు!

- భార్య లహరిని అతి కిరాతంగా కొట్టి చంపిన భర్త వల్లభ్‌రెడ్డి
- ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలో వైద్యుల వెల్లడి
- పొత్తికడుపులో తన్ని, తల, వీపుపై బలంగా కొట్టడమే మృతికి కారణం
- వల్లభ్‌రెడ్డిని అరెస్టు చేయొద్దని ప్రజాప్రతినిధుల నుంచి పోలీసులకు ఒత్తిళ్లు
- ఇన్సూరెన్స్ కూడా ఓ కారణం కావొచ్చని పోలీసుల అనుమానం

హిమాయత్‌నగర్ (హైదరాబాద్): ఇటీవల మరణించిన లహరిరెడ్డి గుండెపోటుతో చనిపోలేదని, ఆమెను అత్యంత కిరాతకంగా కొట్టడం, గాయపరచడం కారణంగానే మృతిచెందిందని వైద్యులు ఇచ్చిన పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. ఈ కేసులో మొదటనుంచీ అనుమానాస్పదంగా ఉన్న నల్లగొండకు చెందిన కాంగ్రెస్ నేత కుమారుడు, భర్త వల్లభ్‌రెడ్డిని హైదరాబాద్ నారాయణగూడ పోలీసులు ఈనెల 26న అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఓ పక్క వైద్యులు ఇచ్చిన పోస్టుమార్టం రిపోర్టులో అనేక కీలకమైన విషయాలు బహిర్గతం కాగా, మరో పక్క తమకు ఎవరిపై అనుమానాలు లేవని మృతురాలి తండ్రి బహిరంగంగా వెల్లడించడం పలు చర్చలకు దారితీస్తోంది. తాము పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేసి వల్లభ్‌రెడ్డిని అరెస్టు చేసినట్లు నారాయణగూడ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్ వెల్లడించారు.

పొత్తుకడుపులో తన్నడం వల్లే..

గత ఏడాది వల్లభ్‌రెడ్డి–లహరిలకు వివాహమైంది. అప్పటి నుంచీ వీరిద్దరి మధ్య సంతానం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 14న ఉదయం కూడా వారిద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. అప్పటికే లహరిపై ఆగ్రహంతో ఉన్న వల్లభ్‌రెడ్డి ఆమెను దారుణంగా కొట్టాడు. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను హైదర్‌గూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా..అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల వైద్యులు ఇచ్చిన ప్రాథమిక పోస్టుమార్టం రిపోర్టులో ఆమెపై దారుణంగా దాడి జరిగిందని స్పష్టంగా వెల్లడైంది. దీంతో మూడు రోజుల క్రితం వల్లభ్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు.

అరెస్టు చేయొద్దంటూ ఒత్తిళ్లు

వైద్యులు ఇచ్చిన పోస్టుమార్టం నివేదిక ఆధారంగా పోలీసులు నల్లగొండ జిల్లాలో వల్లభ్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. దీంతో నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పెద్దలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, కార్పొరేటర్‌లు అతన్ని అరెస్టు చేయొద్దంటూ పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. ఈనెల 26న ఉదయం 8గంటలకే ఒక ఎమ్మెల్యే నారాయణగూడ పోలీసు స్టేషన్‌కు వచ్చి వల్లభ్‌రెడ్డిని అరెస్టు చేయొద్దంటూ హుకుం జారీ చేయడం గమనార్హం. మరో పక్క ఈ హత్యకు లహరి పేరుపై ఉన్న కోట్లాది రూపాయిల ఇన్సూరెన్స్ కూడా ఒక కారణం కావొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఫిట్స్ రావడం వల్లే దెబ్బలు తగిలాయి

మా కుమార్తెకు ఆ రోజు ఫిట్స్ వచ్చి కిందపడింది. అందువల్లే ఆమెకు దెబ్బలు తగిలాయి. మాకు ఎవరిపైనా ఏవిధమైన అనుమానాలు లేవు. పోలీసులు, వైద్యులు ఏవేవో ఊహించుకుంటూ బయటపెట్టడం, దానిని మీడియా వక్రీకరించడం సరైంది కాదు. పోలీసుల తీరుపై ఇప్పటికే హైదరాబాద్ సీపీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాను. మా వల్లే వల్లభ్‌రెడ్డి కుటుంబానికి చెడ్డపేరు వస్తోంది.

– జైపాల్‌రెడ్డి, లహరి తండ్రి

మాపై రాజకీయ కుట్ర

మాపై కొందరు రాజకీయ కుట్రకు తెరలేపారు. మా కోడలు లహరి మాతో చాలా మంచిగా ఉండేది. ఆమె కిందపడటం వల్లే గాయాలయ్యాయి. పోస్టుమార్టం రిపోర్టులో ఏముందో మాకు తెలియదు, కోర్టులో మాకు న్యాయం జరుగుతుంది.

– యదవల్లి రంగసాయిరెడ్డి, వల్లభ్‌రెడ్డి తండ్రి

ఎన్‌టీసీఏ అవార్డు అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

చందంపేట : అటవీ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నల్లగొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి బీట్ ఆఫీసర్ ఎ.కవిత శనివారం ఉత్తరాఖండ్‌లో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అటవీ శాఖలో ఉత్తమ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ(ఎన్‌టీసీఏ) ఆధ్వర్యంలో అందించే అవార్డును అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో మొట్టమొదటి సారిగా కంబాలపల్లి బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎ.కవిత అందుకోవడం విశేషం. గ్లోబల్ టైగర్ డేను పురస్కరించుకొని శనివారం ఈ అవార్డును కవితకు ప్రదానం చేశారు.



కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కవిత

అధిక వర్షాలకు పంటలను కాపాడుకోండి ఇలా..

- కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ సూచనలు



ఆదర్శ్, శాస్త్రవేత్త

గరిడేపల్లి : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు దెబ్బతిన్నాయి. వర్షాలు తగ్గిన వెంటనే రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

పత్తిలో తెగుళ్ల నివారణకు..

- అధిక వర్షాలకు పత్తి మొక్కలు పసుపు, ఎరుపు రంగుల్లోకి మారే అవకాశం ఉంది. దీని నివారించాడానికి మొక్క వయసును బట్టి 10గ్రాముల పొటాషియం నైట్రేట్(13:00:45) లేదా (19:19:19) పది గ్రాముల లీటర్ల నీటిలో కలిపి పొలం అంతా పిచికారీ చేయాలి.
- పత్తి పంట ఎదుగుదలకు వర్షాలు తగ్గిన వెంటనే రైతులు 25కిలోల యూరియా, 10కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటి మీటర్ల దూరంలో వేసుకోవాలి.
- అధిక తేమ ఉండటం వలన పత్తిలో రసం పీల్చే పురుగులు పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగులు, పేను బంక ఆశించడం గమనించవచ్చు. రైతులు, వాటి లక్షణాలు గమనించినచో నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లీటర్లు లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా అసిఫేట్ 1.5 మి.లీ లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- నేలల్లో అధిక తేమ ఉండటం వలన పత్తి మొక్కలకు వేరుకుళ్లు, కాండం కుళ్లు వంటి తెగుళ్లు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు మొదటగా 5 మి.లీ ట్రైకోడర్మ విరిడి లేదా 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజిమ్ లేదా రిడోమిల్ గోల్డ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి ఆ ద్రవాన్ని తెగులు ఆశించిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పోసుకోవాలి. తద్వారా కుళ్లరోగాలను త్వరగా నివారించుకోవచ్చు.



పెన్‌పహాడ్‌లో పత్తి రైతులకు నీటి నిల్వలపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త లవకుమార్ (ఫైల్)



పెన్‌పహాడ్ మండలంలో పత్తి చేనులో నిలిచిన నీరు

పాడి పంట

వరి చేలల్లో..

- వరి నారు మడిలో మురుగునీరు కాలువల ద్వారా తీసివేసిన తర్వాత నారు మడిని పూర్తిగా ఆరనివ్వాలి.
- వర్షాలు తగ్గిన తరువాత నారు ఎర్రబడితే నివారణకు ఎకరాకు 19:19:19, 10 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- వర్షపునీటిని సరైన సమయంలో తీసివేయకుంటే నారు కుళ్లిపోయి చనిపోవడానికి ఆస్కారం ఉంటుంది. రైతులు వర్షపు నీటిని తీసివేసి కుళ్లిన లక్షణాలు ఉంటే 5 మి.లీ ట్రైకోడర్మ విరిడి లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మొక్క పాదల్లో పోసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణంలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు మాన్కోజెబ్+కార్బండజిమ్ 2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకొని పంటలను కాపాడుకోవాలి.
- ఆకులను తినే శనగ పచ్చ పురుగు గమనిస్తే నోవల్యూరాన్ 1 మి.లీ, లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా ఫ్లుబెండమైడ్ 0.2 గ్రాములు లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేసుకోవాలి.